(ఓ చిన్నాన్నా!) ‘అల్లాహ్ తప్ప వేరే నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు’ అనండి (చాలు). తీర్పు దినమున దాని ద్వారా నేను మీ కొరకు సాక్ష్యము పలుకుతాను

అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన చిన్నాన్న తో ఇలా అన్నారు “ (ఓ చిన్నాన్నా!) ‘అల్లాహ్ తప్ప వేరే నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు’ అనండి (చాలు). తీర్పు దినమున దాని ద్వారా నేను మీ కొరకు సాక్ష్యము పలుకుతాను”. దానికి ఆయన ఇలా అన్నాడు “(ఎదురుగా నిలబడిన) మృత్యువు భయం నేను అలా చేసేలా ప్రేరేపించింది అని ఖురైషీయులు నన్ను నిందిస్తారనే (అవమానిస్తారనే) భయం గానీ లేక పోతే, నిశ్చయంగా దానితో (ఆ పదాలతో) నీ కళ్ళకు ఆనందం, సంతోషం కలిగించేవాడిని”. అపుడు అల్లాహ్ ఈ ఆయతును అవతరింప జేసినాడు { (ఓ ప్రవక్తా!) నిశ్చయంగా నీవు, నీకు ఇష్టమైన వారికి మార్గదర్శకత్వం చేయలేవు, కాని అల్లాహ్ తాను కోరిన వారికి మార్గదర్శకత్వం చేస్తాడు. మరియు ఆయనకు మార్గదర్శకత్వం పొందేవారెవరో బాగా తెలుసు} (సూరహ్ అల్ ఖసస్ 28:56)
[ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఈ హదీసు ద్వారా మనకు తెలుస్తున్న విషయాలు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన చిన్నాన్న అయిన అబూ తాలిబ్ మరణయాతనలో (మంచంపై చివరిఘడియలో) ఉన్న స్థితిలో ‘అల్లాహ్ తప్ప వేరే నిజ ఆరాధ్యుడు ఎవ్వరూ లేరు’ అని పలకమని, తీర్పు దినమున అతని కొరకు సిఫారసు చేస్తానని, మరియు ఆయన ఇస్లాం స్వీకరణకు తాను సాక్షిగా ఉంటానని కోరినారు. కానీ ఆయన షహాదహ్ పఠించడానికి నిరాకరించినాడు. ఖురైషీయులు తనను అవమానిస్తారనే భయంతో మరియు తనను గురించి “మృత్యువు భయంతో మరియు బలహీనత కారణంగా అతడు ముస్లింగా మారినాడు” అని అంటారనే భయంతో. ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో ఆయన ఇలా అన్నారు “ఈ భయం కారణంగా కాకపోతే నేను షహాదహ్ పలికి నీ హృదయానికి సంతోషం కలించే వాడినే. నీవు సంతృప్తి చెందే వరకూ (షహాదహ్ పలుకుతూ) నీ కోరిక తీర్చేవాడినే”. అప్పుడు సర్వోన్నతుడైన అల్లాహ్ ఆ ఆయతును అవతరింపజేసినాడు. అందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తనకు ఇష్టమైన వారికి ఇస్లాం ప్రసాదించే హక్కు లేదని. కేవలం అల్లాహ్ మాత్రమే తాను కోరిన వారికి ప్రసాదిస్తాడని, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలకు బోధనల ద్వారా, వివరించడం ద్వారా వారికి ‘అల్ సిరాత్ అల్ ముస్తఖీమ్’ (ఋజుమార్గం) వైపునకు మార్గదర్శకం చేస్తాడని తెలియజేసినాడు.

http://sunnah.global/hadeeth/te/show/65069